ana.com/ గురువారం | 31 మార్చి | 2016 | పేజీలు 20

నమస్తే తెలంగాణ

హైదరాబాద్

# గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు జాతీయ అవార్డు

ఖైరతాబాద్ : గ్లోబల్ ఆస్పత్రి గ్రూప్‌లో భాగమైన గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ జాతీయ అవార్డు సొంతం చేసుకుంది. గురువారం లక్డీకాపూల్‌లోని గ్లోబల్ ఆస్పత్రిలో ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కెఎస్ రత్నాకర్ అవార్డు విశేషాలను విలేకరులకు వివరించారు. తమ ఫౌండేషన్, ఐఐటీ డిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో క్రిమిజనిత విషపదార్థాన్ని పరీక్షించే పరికరానికి ప్రయోగాత్మకంగా రూపొందించిందని, శరీరంలో చేరిన క్రిమిజనిత విషపదార్థం అన్ని అవయావాలను నిర్వీర్యం చేయకుండానే ప్రాథమిక దశలో గుర్తించేందుకు ఈ పరికరం దోహదపడుతుందన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడే తమ ప్రయోగాన్ని గుర్తించిన సృష్టి సంస్థ తమ ఫౌండేషన్‌కు ఈ అవార్డుకు ఎంపిక చేశారన్నారు. ఇటీవల డిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఇంజినీరింగ్, ఫార్మసీ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో నూతన ఆవిష్కరణలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్లోబల్ రీసెర్చ్ ఫౌండేషన్‌కు ఈ ప్రతిష్టాత్మక అవార్డును నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆర్.ఎ. మషేల్కర్ అందచేశారని తెలిపారు.